నాన్నకు ప్రేమతో..




# PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 365 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- ఆదివారం 29 డిసెంబర్ 2024




## బడుగుల గళం పీజేఆర్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి

**హైదరాబాద్,28 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి అని ముఖ్యమంత్రి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూల మాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్య ల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు. కాగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం రోజే పిజెఆర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.



- నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్
- ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు
- కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర



# మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వివరాలు 2లో

## మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ భేటీ

- 30న ప్రత్యేక సమావేశం ఏర్పాటు



**హైదరాబాద్,28 (పిసిడబ్ల్యూ న్యూస్):** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సంతాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పించనుంది. ఌారత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్రం 7 రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.

## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

- ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి
- యువతకు హరీష్ రావు పిలుపు
- మెజ్ ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు



**హైదరాబాద్,డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెట్లర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు.చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు వివరాలు 2లో

## సంక్రాంతి నుంచి రైతు భరోసా

- సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం
- రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తిపు
- రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించటంపై చర్చించారు. సాగు విస్తీర్ణం అంచనా వివరాలు 2లో

## కొత్త ఏడాదిలో మరింత దూకుడు

- ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం
- చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం
- అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి




## దల్లేవాల్‌కు వైద్య సాయం అందకుండా అడ్డంకులు

- రైతుసంఘాల తీరుపై మండిపడ్డ సుప్రీం




## ప్రతి పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉంది

- తెలంగాణ సాధనలో విశ్వకర్మల పాత్ర కీలకం
- అఖిలభారత విశ్వకర్మ మహాసభలో ఈటెల రాజేందర్



## మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు.92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

## నాన్నకు ప్రేమతో..

**• హిమాన్షు పాటకు కెటిఆర్ ఫిదా**



**హైదరాబాద్,డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు హిమాన్షు వివిధ రంగాల్లో తనకు ఉన్న ప్రతిభను ఇప్పటికే చాటుకున్నాడు. అప్పుడప్పుడు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న హిమాన్షు.. గత ఏడాది ఓ ఇంగ్లీష్ సాంగ్ గోల్డెన్ అవర్ ఆలపించి అందర్నీ మెప్పించాడు. తాజాగా తన తండ్రి పట్ల తనకు ఉన్న ప్రేమ, అభిమానాలను చాటుతూ హిమాన్షు రావు ఒక పాటను పాడాడు. నిజానికి కేటీఆర్ బర్త్ డే కానుకగా జూలై లోనే హిమాన్షు ఓ పాటను పాడాడు. యానిమల్ మూవీలోని ' ఓ నాన్న నువ్వు నా ప్రాణం' అనే పాటను రికార్డు చేశాడు. అయితే ఆ పాటను తాజాగా కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పంచుకున్నారు. తన బర్త్ డే కానుకగా తన కొడుకు హిమాన్షు రావు ఈ పాటను పాడాడని పేర్కొన్నారు. కానీ అది సంతృప్తి కరంగా రాలేదని భావించి విడుదల చేయలేదని చెప్పారు. ఆ పాటను తాను వారం క్రితం మొదటిసారి విన్నానని, హిమాన్షు గానం, పాటలోని సాహిత్యం అద్భుతంగా ఉందని తెలిపారు.

## దల్లేవాల్‌కు వైద్య సాయం అందకుండా అడ్డంకులు

**• రైతుసంఘాల తీరుపై మండిపడ్డ సుప్రీం**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా.. ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియజేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని.. అయితే వాటిని అమలుచేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.



## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

పెండింగ్ లేదని శాసనసభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పానని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా.. గౌరవం లేదా అని నిలదీశారు. తక్షణమే అన్నిచోట్ల మెస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని నిలదీశారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీ విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ.1300కి పెంచిన మెస్ ఛార్జిలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ.1,050 మెస్ ఛార్జిలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. 1 నుంచి 7 తరగతి వరకు 1300, ఎనిమిదో తరగతికి రూ.1500 మెస్ ఛార్జిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జిలు ఇంకా 100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని.. వాటిని150 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రభుత్వం మరింత బాధ్యతగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంలో కూడా మాట నిలుపుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఏ విషయంలోనూ చెప్పిన మాటకు క్షేత్రస్థాయిలో పొంతన లేదని అన్నారు. అసెంబ్లీ లో చెప్పినట్లుగా తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సంక్రాంతి నుంచి రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

వేయగల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. 'సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వడం మా ఉద్దేశం. వ్యవసాయశాఖ అధికారుల వద్ద రైతుల పేర్లు నమోదు జరుగుతోంది. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా వినియోగిస్తాం. గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలు సేకరిస్తాం' అని మంత్రి తెలిపారు. రైతు భరోసా కు సంబంధించి పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్యఉద్దేశ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా పథకాన్ని ఈ సంక్రాంతి నుంచి ఆరంభించే క్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రీమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల వివిధ కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగు చేసిన భూములను వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతు వారి నమోదు చేయడం జరుగుతుందని, దానితో పాటు పథకం అమలులో ఖచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీ సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగును అనువు గాని విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందీ వంటి వివరాలను రైతుభరోసా పథకం అమలుతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న పంటల భీమా అమలుకు, అలాగే పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభములోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భముగా ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధుల వారు ఆ దిశగా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శాంపిల్ గా వారు చేసిన రెండు మండలాల వివరాలను పంటల వారీగా గ్రామాల వారీగా ఈ రోజు వరకు సాగైన వివరాలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమక్షంలో ప్రదర్శించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. పంటలలో తలెత్తే చీడపీడలను ఆరంభంలో గుర్తించేలా ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్ ను వివరించారు. అనంతరం మంత్రి వారిని పూర్తి వివరాలలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు క్యాబినెట్ ఆమోదానికి పంపించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు పాటు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉంది

**• తెలంగాణ సాధనలో విశ్వకర్మల పాత్ర కీలకం**

**• అఖిలభారత విశ్వకర్మ మహాసభలో ఈటెల రాజేందర్**

**హైదరాబాద్,డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో వ్యవసాయం, దుస్తులు ఆఖరికి ఇల్లు కావాలన్నా.. జీవించడానికి కావాల్సిన ప్రతి ప్రధాన పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అఖిలభారత విశ్వకర్మ మహాసభను అధ్యక్షుడు కౌలె జగన్నాథం అధ్యక్షతన కొత్తపేట బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమన్నారు.ఆ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారిలే ఇందుకు నిదర్శనమన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీకి గుజరాత్ రాష్ట్రంలో అత్యంత సన్నిహితంగా ఉన్న వర్గాలు విశ్వకర్మలేనన్నారు. విశ్వకర్మల ఆర్థికాభివృద్ధి కోసం ప్రధాని మోదీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.25లక్షల జనాభ కలిగి ఉన్న విశ్వకర్మలు కులవృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే కులవృత్తులకు తోడ్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని ఆశపడ్డారని తొమ్మిదేళ్ల కాలంలో పాలకులు విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జగన్నాథం మాట్లాడుతూ విశ్వకర్మ ÷నాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. బ్యాంకు గ్యారెంటీ లేకుండా రూ.25లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని కోరారు. రాష్ట్ర రాజధానిలో కేటాయించిన 5ఎకరాల స్థలంలో రూ. 200కోట్లతో అన్ని వసతులతో విశ్వకర్మ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జ యంతి సందర్భంగా ప్రతిభకనబర్చిన విశ్వకర్మ చేతి వృత్తిదారులకు గౌరవ పురస్కారాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్



జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, పవన్‌కుమార్, విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షుడు చెడ్డిలాల్‌శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దినేష్ బాయ్‌శర్మ, ఉపాధ్యక్షుడు ఎంఎం శర్మ, నాయకులు మనో రంజన్, రాజశేఖర్, కృష్ణగంజ్, సూర్యనారాయణ, గులాబ్‌శర్మ, చెన్నయ్యచారి, లింగాచారి, మురళీధర్‌చారి పాల్గొన్నారు.

# కొత్త ఏడాదిలో మరింత దూకుడు

**• ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం**

**• చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం**

**• అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు**

**• హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి**



**హైదరాబాద్,డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం' అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. ఈ÷ఒ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్దరణ చేస్తున్నామని చెప్పారు.డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు.'హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. హెచ్ఎండిఏ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది.1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి' అని రంగనాథ్ పేర్కొన్నారు. '27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.

# బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ పెంచాలి
- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్





**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యు న్యూస్):** గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలు అమలు పరచాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ శనివారం హనుమకొండ ఏకాశిలా పార్క్ ధర్నా చౌక్ లో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నేతృత్వంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ అధ్యక్షత వహించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, పూలమాలలు వేసి దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలము సంఘటితంగా ఉండి పోరాటం చేస్తామని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఉద్యమాలను విస్తృత పరుస్తామని తెలిపారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి కావక పోవడనికి కారణం బీసీలలో ఐక్యత లేకపోవడమే అని అన్నారు. గ్రామ స్థాయి నుండి బీసీలు సంఘటితం కావాలని, రాబోయే ఎన్నికల వరకు రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి అయ్యేందుకు జనాభాలో 60% ఉన్న బీసీలు ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డా. చందా మల్లయ్య, బీసీ సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరు రాజమౌళి, బీసీ యూత్ గ్రేటర్ అధ్యక్షులు ఎరుకొండ పవన్, బీసీ నాయకులు కోలా ప్రతాప్ బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదనా రాజు, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, రాష్ట్ర కార్యదర్శి బోయిని సంపత్ ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఖ్యాతం మహేందర్, ములుగు జిల్లా అధ్యక్షులు ఊరకొండ మురళి గౌడ్, హనుమకొండ డివిజన్ అధ్యక్షులు మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పైన ఎమ్మెల్యే నాగరాజుకు వినతి పత్రం



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28(పిసిడబ్ల్యు న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు కు రెండో డివిజన్ పరిధిలోని గుండ్ల సింగారం, జి.వి. ఎస్.ఆర్. కాలనీకి సంబంధించిన సమస్యల పైన, అభివృద్ధి పనుల పైన ఎమ్మెల్యే నాగరాజు, కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు కాలనీ సంబంధించిన అభివృద్ధి పనులు సిసి రోడ్లు, డ్రైనేజ్, కరెంటు స్తంభాలు, గురించి కాలనీవాసులు కలిశారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు, పలు అభివృద్ధి పనులకు సానుకూలంగా కార్యచరణ దిశనిర్దేశం చేపడతానన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నా నియోజకవర్గం అభివృద్ధికి ఎప్పుడూ నా సహాయ సహకారాలు కచ్చితంగా ఉంటాయని హామీ ఇచ్చారు. కాలనీవాసులు లింగాల జనార్ధన్, కరుణాకర్, కుక్కముడి వంశీ ,కుక్కల రాజు,గోపి, మల్లయ్య, యాకయ్య తిరుపతి, సురేష్, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి..



**టేకుమట్ల, డిసెంబర్ 28(పీసిడబ్ల్యు న్యూస్):** యువత స్వశక్తితో ఎదగాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన పంగిడిపల్లిలోని పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని తిరుగుప్రయాణంలో టేకుమట్ల మండల కేంద్రంలోని కృప టీ స్టాల్ ను సందర్శించి స్థానిక నాయకులతో కలిసి టీ తాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా స్వశక్తితో ఎదిగేందుకు కృషి చేయాలని, చిన్న చిన్న వ్యాపారాలు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, టీ స్టాల్ నిర్వహిస్తున్న ఎరవెల్లి మహేందర్ ను ఆయన అభినందించారు.

# SGPAT ఆధ్వర్యంలో 2025 డైరీ ఆవిష్కరణ, సీనియర్ పెన్షనర్స్ కు ఘన సన్మానం







**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ దేశాయి పేట్ రోడ్ లోని కెఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం వరంగల్ జిల్లా అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు అధ్యక్షతన డైరీ 2025 ఆవిష్కరణ ,సీనియర్ పెన్షనర్స్ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిటిఓజె విజయసారది, రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి ఎంవి నరసింగరావులు, అతిథులుగా రాష్ట్ర సలహాదారు ఇ నరసింహారెడ్డి, రాష్ట్ర సహా అధ్యక్షులు జి వీరాస్వామి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్,రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బి నర్సయ్య,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి యస్ రాజయ్యలు పాల్గొనగా 400 మంది పెన్షనర్లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎంవి నరసింగరావు తమ సందేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 2024 నుండి రిటైర్ అయిన పెన్షనర్ల కు పెన్షనరీ ప్రయోజనాలు నేటికీ అందక పోవడం వలన వారు ఇబ్బందిపడుతున్న విషయాన్ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కి ప్రాతినిధ్యం చేశామని ,త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలియజేసారు. పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టి కి తీసుకు వెళ్లి,పరిష్కారానికి మన సంఘం తో పాటు పెన్షనర్స్ జె ఏ సి పక్షాన కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ డి టిఓజె విజయ సారథి తమ సందేశంలో జిల్లా శాఖ తన దృష్టి కి తీసుకు వచ్చిన సమస్యలను వెంట వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. ఆహ్వానితులు ఇ నరసింహా రెడ్డి,జి వీరా స్వామి , వెలిశోజు రామ మనోహర్ గారలు తమ ప్రసంగంలో "స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ,హెల్త్ కార్డులు తదితర సమస్యలు పరిష్కరించుకోవలసిన అవసరము న్నదని పేర్కొంటూ కార్యక్రమాన్ని జయప్రదం చేయుటలో సహకరించిన జిల్లా కమిటీ సభ్యులను అభినందించారు. హాజరైన 400 మంది పెన్షనర్స్ కు రుచికరమైన భోజనాన్ని అందించుటలో కృషి చేసిన తుమ్మ వీరయ్య, చింతం సారంగపాణి గారలను అభినందించారు. సమావేశంలో 16 మంది సీనియర్ పెన్షనర్లను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ సదానందం కార్యదర్శి రిపోర్ట్ ను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో నాగపురి సారయ్య, యన్ రవీందర్, డా. జి వెంకట నారాయణ, ప్రొఫెసర్ డా. వెంగల్ రెడ్డి తదితరులు పాల్గొనగా సమావేశ కర్తగా కె కుమార స్వామి, కె డేనియల్ వ్యవహరించగా వందన సమర్పణ వేల్పుల రవీందర్ గావించారు.

## మహబూబాబాద్ కోర్టు ఎ.జి.పిగా టి.సునీత నియామకం



**గార్ల, బయ్యారం డిసెంబర్ 28 (పీసీడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గా గార్ల మండలం గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన తాటిపాముల సునీత నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన న్యాయశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సునీత లాయర్ గా మహబూబాబాద్ కోర్టులో సుమారు పది సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ఒక మహిళ ఏజీపీగా నియామకం కావడం,అందులో గార్ల మండలానికి చెందిన లాయర్ సునీత ఎన్నిక కావడం తో గార్ల, బయ్యారం మండలాలకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులు అభినందనలు తెలిపారు.

# మిమిక్రీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన వ్యక్తి నేరళ్ళ

- నేరెళ్ల వేణుమాధవ్‌కు నివాళులర్పించిన బి ఆర్ ఎస్ నాయకులు
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28(పిసిడబ్ల్యు న్యూస్):** మిమిక్రీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన మహెూన్నత వ్యక్తి నేరళ్ళ అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్ అన్నారు. శనివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో బి ఆర్ ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పులి రజనీకాంత్ మాట్లాడుతూ.. 1947 నుంచి మిమిక్రీ ప్రదర్శనలకు శ్రీకారం చుట్టాడని, వరంగల్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి, ఓరుగల్లు కీర్తి ప్రతిష్టలను పెంచినటు వంటి ఏకైక వ్యక్తి నేరేళ్ళ వేణుమాధవ్ అన్నారు. వేణు మాధవ్ పుట్టినరోజు డిసెంబర్ 28ని ప్రపంచ మిమిక్రీ దినోత్సవంగా జరుపుకుంటామని, 2001లో తన కళకు పద్మశ్రీ అవార్డును అందుకున్నారన్నారు.ఆయనపై ప్రత్యేక పోస్టల్ కవర్‌ను విడుదల చేశారని,తన అసాధారణమైన మిమిక్రీ నైపుణ్యంతో, గొప్ప ఎంటర్‌టైనర్‌గా అందరికీ తెలుసన్నారు.అతను అద్భుతమైన హాస్యాన్ని కలిగి ఉండి, అందరిని తన మిమిక్రీతో ఎంతగానో ఆకట్టుకునే వాడన్నారు.చిన్నప్పటి నుంచి వేణుమాధవ్‌కు సినిమా అంటే ఇష్టం అని, గొప్ప కళాకారుడు మాత్రమే కాదు, గొప్ప మానవుడు కూడా అని, ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఐక్యరాజ్యసమితిలో కూడా ప్రదర్శన నుంచి దేశానికి గుర్తు తీసుకువచ్చాడన్నారు. నాయకులు సల్వాజి రవీందర్ రావు,ఖలీల్, బైరిపాక ప్రశాంత్,పోగుల రమేష్, ముటికే రాజు, మహేష్, రాజ్ కుమార్, శ్రీనివాస్, గౌసుద్దీన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పంగిడిపల్లిలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

- పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**టేకుమట్ల, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యు న్యూస్):** టేకుమట్ల మండలం పంగిడి పల్లె పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామంలో ముదిరాజ్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవ కార్యక్రమంలో ఆయన స్థానిక బి ఆర్ ఎస్ నేతలతో కలిసి పాల్గొనగా స్థానిక బి ఆర్ ఎస్ నేతలు,ముదిరాజ్ కులస్తులు, గ్రామస్తులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డిమల్లారెడ్డి, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి, వైస్ ఎంపీపీ పోతననేవి ఐలయ్య, మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు, మాజీ సర్పంచ్ లు నల్లబెల్లి రవీందర్ నాయకులు మారం లింగారెడ్డి, కొండ్ర ఓదెలు,గిరవేణి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## సంకటి మల్లయ్యను పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**వెల్గటూర్, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యు న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన సంకటి మల్లయ్య 20 గొర్రెలను ఇటీవల కుక్కల దాడిలో చనిపోగా వారి కుటుంబాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం పరామర్శించారు. కుక్కల దాడి వివరాలు మరియు నష్టం ఎంత జరిగినదని కుటుంబ సభ్యులను మరలైను అడిగి తెలుసుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.



## నగరపాలక సంస్థ వార్డు ఆఫీసర్లకు ఓ రియంటేషన్ కార్యక్రమం




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో శనివారం నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ ఆధ్వర్యంలో నూతనంగా నగరపాలక సంస్థ ఉద్యోగులుగా నియామకమైన వార్డు ఆఫీసర్స్ ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ సునీల్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం రెండు రోజులపాటు కొనసాగనుంది. వార్డు ఆఫీసర్స్ నిర్వహించాల్సిన విధుల పట్ల వారికి దిశా నిర్దేశం చేశారు.

## గురు గోవింద్ సింగ్ మహారాజ్ శ్రద్ధాంజలి పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి







**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిక్కుమత పదవ గురువు గురు గోవింద్ సింగ్ మహారాజ్ కుమారులు హిందూ ధర్మ పరిరక్షణలో ప్రాణ త్యాగాలు చేసిన సందర్భంగా హనుమకొండ అలంకార్ గురుద్వార్ నుంచి చౌరస్తా వరకు కలిగి ధర్ గురుద్వారా కమిటీ శ్రీ సర్దార్ హరిసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రద్ధాంజలి పాదయాత్ర ర్యాలీలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. సిక్కుమత సాంప్రదాయ పద్ధతిలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, సిక్కుమత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 'అభివృద్ధి పాట" సీడీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంపు కార్యలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి లో ముందుకు వెళ్తున్న సందర్భంగా గాయకులు పారానంది రమేష్, గద్దర్ సంబన్న నేతృత్వంలో టీ పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ అబూబాకర్, నిర్మించిన "అభివృద్ధి పాట" సీడీ ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఈ. వి శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు బర్ల యాకుబ్, గాజుల గోవర్ధన్, ఎన్ ఎం వి రాజు, దేవేందర్, రాజమౌళి కళాకారులూ తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**బయ్యారం, డిసెంబర్28(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో హనుమంతుని గడ్డ వాసులు రావుల రవి కి రూ.26 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల ప్రకారం శనివారం బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులలో ఆర్థికపరమైన ఇబ్బందులతో గురవుతున్న ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోడి అరుణ్, చల్లా గోవర్ధన్,రావుల ఐలయ్య, వేణు మాధవ్ పాల్గొన్నారు.



## పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

**● మల్టీపర్పస్ విధానం రద్దు చేసి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్**




**పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 28 (పిసిన్యూస్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులు కలెక్టరేట్ ముట్టడించి ఆందోళన చేపట్టారు. ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల యోగక్షేమాలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలనే డిమాండ్ తో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

## సమగ్ర కుటుంబ సర్వే విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రేమ్యునరేషన్ అటెండెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలి

**● తొర్రూరు మండల ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందించిన ఉపాధ్యాయులు**



**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర సర్వేలో విధులు నిర్వహించారు ఉపాధ్యాయులు. వారు నిర్వహించిన విధుల రెమ్యూనరేషన్ మరియు అటెండెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతున్నారు. తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో తొర్రూర్ మండల శాఖ పక్షాన శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ తొర్రూర్ మండల శాఖ అధ్యక్షులు కొండం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్ మరియు భోగ సంపత్, సబిహాభాను బేగం, బాలు నాయక్, సోమేశ్వర్, స్వామి, సతీష్, సునీత, అశోక్, శ్రీనివాస రెడ్డి , యమున తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో స్టేట్ ర్యాంకు సాధించిన రక్షితను సన్మానించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**● ప్రభుత్వం ప్రకటించిన రూ. 25 వేల నగదు పారితోషికం అందజేసిన ఎమ్మెల్యే**



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపిసి గ్రూప్ పూర్తి చేసి 990 మార్కులు సాధించిన ముత్యాల రక్షిత అత్యుత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన ఈ విద్యార్థినికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 వేలు నగదు బహుమతిని ప్రకటించగా.., వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శనివారం ఈ పారితోషకాన్ని రక్షిత కి అందజేశారు. అనంతరం విద్యార్థి రక్షితకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం రక్షిత ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ అనే కోర్సు ఇంజనీరింగ్ లో చేస్తున్నది. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఉత్తమ ఫలితాలు సాధించిన నిరుపేద విద్యార్థులకు సహాయం అందించి సహకరిస్తున్నందుకు ప్రజా ప్రభుత్వనికి ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభకి మన ప్రభుత్వం వారు ఇస్తున్న ప్రోత్సాహంతో అందరు ఉన్నత చదువులు చదివి వారి భవిష్యత్తుని బంగారు బాటలో నడిపించుకుంటారని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు. అలాగే రక్షిత తల్లితండ్రులను, పాఠశాల/ కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి, జూనియర్ లెక్చరర్లు మల్లారెడ్డి, మాలిక, జ్యోతి సిబ్బందిని పాల్గొన్నారు.

## మామిడి రైతలకు తోటలలో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలపై అవగాహన

**● పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న**



**బయ్యారం,డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని పలు గ్రామాలను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న సందర్శించారు. సాగు లో వున్న ఆయిల్ పామ్, మిరప, మామిడి, కూరగాయ తోటలను పంటలలో తీసుకోవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. మహబూబాబాద్ జిల్లాలో 13,011 ఎకరాలలో మామిడి తోటలు సాగు అవుతున్నవని, సీజన్ ప్రారంభం కనుక మామిడి రైతులు మేలైన యాజమాన్య పద్దతులతో పాటు సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలు, మిద్దెల పై, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని అన్నారు. ఈ క్షేత్ర సందర్శనలో ఉద్యాన అధికారి ఎ.జె శాంతి ప్రియదర్శిని, కార్యాలయ అధికారి ఆర్. శ్రీనివాస రావు, రైతులు ఏలూరి నరసింహారావు, ఆలె బిక్షం, దరావత్ శ్రీనివాస్, ఉమ,వెంకటేశ్వర్లు, యాకన్న, బిందు సేద్య అధికారులు అశోక్, నవీన్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా రాత్రి 12గంటల వరకు వ్యాపార, వాణిజ్య సముదాయాలు తెరిచి ఉండేట్లు చొరవ తీసుకోండి

**● కరీంనగర్ ఎంఐఎం నేతల విజ్ఞప్తి మేరకు డీజీపీకితో ఫోన్లో విజ్ఞప్తి చేసిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** రాత్రి 12గంటల వరకు వ్యాపార వాణిజ్య సముదాయాలు తెరిచి ఉంచే విధంగా తెలంగాణ వ్యాప్తంగా ఒకే రకమైన చట్టాన్ని అమలు చేయాలని ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ.. తెలంగాణ డిజిపికు విజ్ఞప్తి చేశారు. శనివారం కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం కార్పొరేటర్లు, నేతలు, ఈ అంశంపై హైదరాబాద్ వెళ్లి ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయం దారుసలాంలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీనీ కలిశారు. ప్రతిరోజు రాత్రి 10:30 కాగానే పోలీసులు నిర్బంధంగా వ్యాపార వాణిజ్య సముదాయాలను మూసివేయిస్తున్నారని, దీంతో తాము వ్యాపారాలు చేసుకునేందుకు ఇబ్బందికరంగా మారుతోందని కరీంనగర్ పట్టణానికి చెందిన మెజారిటీ వ్యాపారస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన అంశాన్ని, కరీంనగర్ ఎమ్ఐ నేతలు, అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై తక్షణమే స్పందించిన బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, తెలంగాణ డిజిపితో ఫోన్లో మాట్లాడారు. హైదరాబాద్ మాదిరిగా వ్యాపార, వాణిజ్య సముదాయాలకు తెలంగాణ వ్యాప్తంగా ఒకే రకమైన రూల్ ను అమలు చేయాలని కోరారు. హైదరాబాద్ మహానగరానికి ఒక రూల్, ఇతర జిల్లాలకు మరొవిధంగా రూల్ ఉండకూడదని విన్నవించారు. స్పందించిన డిజిపి, తాను అన్ని జిల్లాల పోలీస్ అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చినట్లు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తమకు చెప్పారని వివరించారని, కరీంనగర్ ఎంఐఎం పార్టీ నేతలు కార్పొరేటర్లు పేర్కొన్నారు. అనంతరం కరీంనగర్ నగరానికి చెందిన మహమ్మద్ అర్మాన్ ఖాన్ అనే విద్యార్థి అండర్ 17విభాగంలో జాతీయస్థాయి కరాటే, తైక్వాండో, కుంగ్ ఫు పోటీలలో విజేతగా నిలిచి, బంగారు బతకాన్ని సాధించిన సందర్భంగా, అర్మాన్ ఖాన్ తో పాటు కోచ్ అన్వర్ ఖాన్ ను, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఆతిన అతిఫ్, కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, షర్ఫుద్దీన్, నాయకులు అలీ బాబా, అజర్ దబీర్, సఖ్లయిన్ అబ్దుల్లా ఖాన్, షాకిర్ నష్వి, సాజిద్ మాజిద్, అన్వర్ ఖాన్ తదితరులున్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు "ఎమ్మెల్యే కోరం "ఘన నివాళి




**బయ్యారం,డిసెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశ ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు,సంఘ సంస్కర్త, తెలంగాణ రాష్ట్ర నిర్మాణకర్త, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీ తో పాటు యావత్ భారతావనికి తీరని లోటని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ సమీపంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నిర్మాణానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువ లేనివని, 2004 సం.లో దేశంలో ఆర్థిక మాన్యం,స్థూల జాతీయోత్పత్తి తగ్గిన నేపథ్యంలో ప్రధానిగా మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకోచ్చి దేశాన్ని కాపాడారని, మాజీ ప్రధాని పి.వి నర్సింహరావు మంత్రి వర్గంలో ఆర్థిక మంత్రి గా ప్రజలకు సేవ చేశారని,2005 సం.లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకంకి చట్టబద్ధత కల్పించి ప్రజల ఆకలి తీర్చారని వారి సేవలను కొనియాడారు.సింగ్ లేని లోటు పార్టీకి తీరనిదని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ,సంతాపాన్ని ప్రకటించారు. ఈ సంతాప సభలో ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్,మండల అధ్యక్షుడు మండా నాగరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, సొసైటీ డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్,నాగమణి నాయకులు మోహన్జి, వీరబోయిన సంపత్, వెంకటపతి, పర్శిక రాజు, నరసయ్య వెంకటేశ్వర్లు,రాము నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడంలో సీఎం కప్ క్రీడలు దోహదపడతాయి

**● జెఎన్ఎస్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ క్రీడలను పర్యవేక్షించిన ఎమ్మెల్యేలు, మేయర్, కలెక్టర్**











**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామీణ క్రీడాకారులను ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడం కోసం సీఎం కప్ క్రీడలు దోస పడతాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అన్నారు. శనివారం తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ -2024 లో భాగంగా హనుమకొండ జె.ఎన్.ఎస్ స్టేడియం నందు జరుగుతున్న బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలను హనుమకొండ కలెక్టర్ శ్రీమతి పి. ప్రావీణ్య, స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి పర్యవేక్షించి కాసేపు క్రీడాకారులతో కలిసి హ్యాండ్ బాల్ ఆడి వారిలో జోష్ నింపిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హ్యాండ్ బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, క్రీడాను వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారు మాట్లాడుతూ.. పట్టణ,గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీయడం, ప్రతిభావంతులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా దేశానికి పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, జిల్లా క్రీడాశాఖ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ, ఇందిరమ్మ కాలనీలను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్





**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జి డబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి కడిపికొండ లోని రాజీవ్ స్వగృహ, ఇందిరమ్మ ఇండ్ల కాలనీని సందర్శించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు వారి కాలనీలోని సమస్యలు త్రాగునీరు, డ్రైనేజీ, ఎలక్ట్రిసిటీ, రోడ్లు, పాఠశాల లేదని తదితర సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే నాగరాజును కోరారు.కాలనీ వాసులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇక్కడ 16 బ్లాక్ లు ఉన్నాయని ప్రతి బ్లాకు నుంచి ఒకరిని తీసుకొని 16 మందితో కమిటీగా ఏర్పడాలని సూచించారు. ఇక్కడ ఉన్న ఇండ్లలో ఎంతమంది ఓనర్స్, ఎంతమంది కిరాయివారు ఉన్నారనే విషయం తెలియజేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కాలనీ సమస్యలు అన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. కార్పొరేషన్ ద్వారా శానిటేషన్ కొరకు ఒక వాహనాన్ని ఏర్పాటు చేస్తామని అలాగే లైటింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు ముఖ్యమంత్రి ప్రకటించిన మాస్టర్ ప్లాన్ డిపిఆర్ లో ఉంది అని అన్నారు. సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ బిల్డింగ్ పరిస్థితిని ఇంటి లోపల, బయట చూసామని, మీరు మొదటగా ఒక కమిటీగా ఏర్పడాలని లేనిచో సమస్యలు పరిష్కారం కావని, మేము ఎంత చెప్పినప్పటికీ మా అధికారులు వచ్చినా కూడా కమిటీ లేకపోతే మీ సమస్యలు పరిష్కారం కావని అన్నారు. నగరంలో ఉన్న అపార్ట్మెంట్లలో వలె మీరు కమిటీ వేసుకుని నిర్వహణ కొరకు కొంత ఫీజును వసూలు చేసి శానిటేషన్, ప్లంబింగ్,ఎలక్ట్రిసిటీ సమస్యలను మీరే పరిష్కరించుకోవాలని సూచించారు. మీరు కమిటీ ఏర్పాటు చేసుకుంటే జి డబ్ల్యూ ఎంసీ వార్డు అధికారిని కూడా కమిటీని సూపర్వైజర్ చేసే విధంగా చేస్తామని అన్నారు. ఇంటి లోపల రిపేర్ ను సొంత ఖర్చులతో చేసుకోవాలని, బిల్డింగ్ బయట సేవేరేజ్ లైను, రోడ్డు, శానిటేషన్, ఎలక్ట్రిసిటీ మా తరపున ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తామని అన్నారు. బయట సానిటేషన్ కొరకు ఒక ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టి త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. త్రాగునీరు కావలసినంత ఇస్తామని, బస్సు సౌకర్యాన్ని ఎమ్మెల్యే ఏర్పాటు చేయిస్తారని, ఇంటి నెంబర్ల కొరకు కమిషన్ చెప్పినట్లు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలపైన అవగహన సదస్సు



**జగిత్యాల, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ లో శ్రీయుత గౌరవనీయులైన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జగిత్యాల టౌన్ సీఐ గారి ఆధ్వర్యంలో పోలీస్ కళా బృందం చే ఆంటీ డ్రగ్స్, సైబర్ నేరాలు, షీ టీం పైన, రోడ్డు ప్రమాదాల పైన, పోలీస్ యొక్క అనేక చట్టాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం వారు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ ఎస్సై గీత మేడం గారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని దేశానికి స్ఫూర్తిగా నిలవాలని, సెల్ఫోన్ వినియోగం దూరంగా ఉండాలని, సోషల్ మీడియాలో జరుగుతున్న, మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని,డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు విద్యార్థిని విద్యార్థులకు వివరించారు, గొప్ప చదువులు చదువుకొని ఉద్యోగాలు చేపట్టాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అని అన్నారు.అదే విధంగా యాంటీ హ్యూమన్ ట్రాఫకింగ్ యూనిట్ ఇన్చార్జి సౌజన్య గారు మాట్లడుతూ విద్యార్థులు హ్యూమన్ ట్రాఫికింగ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ,రజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు కాజీపేట మండల పరిధిలోని 44, 64 డివిజన్ల పరిధిలోని వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 18 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 18 లక్షల 2వేల 88 రూపాయల విలువ గల చెక్కులను శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. నిరుపేద ప్రజలకు ఎంతోఅండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం నిలుస్తుందని,ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. కాజీపేట మండల పరిధిలో ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు వసూలు చేసినా కానీ, నా దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాననీ, ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వద్దని అర్హులను ఎంపిక చేసి కచ్చితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వచ్చే కొత్త సంవత్సరం నాటికి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన తులం బంగారం గ్యారెంటీ కూడా అమలులోకి రావాలని కోరుకుంటున్నాను అన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు నీలం రజిని, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచంధర్, జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షుల వస్కుల నాగరాజు, కుర్ల మోహన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బైరి లింగామూర్తి , వస్కుల శంకర్, రాజారపు స్వామి మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ -కృష్ణ యూత్ నాయకులు బస్కే ప్రణయ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం, ప్రపంచం ఒక గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయింది

- డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒక అజాత శత్రువు
- దేశ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దిన గొప్ప ఆర్థిక వేత్త
- మన్మోహన్ సింగ్‌కి భారత రత్నా ఇవ్వాలి





**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒక అజాత శత్రువు అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డాక్టర్ మన్మోహన్ సింగ్ లాంటి మహనీయున్ని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రపంచ దేశాల ప్రతినిధులు మన్మోహన్ సింగ్ గురించి పొగుడుతున్న తీరును చుస్తే ఆయన ఎంతటి మహానువంబావుడో తెలుస్తుందని తెలిపారు. దేశంలో అన్ని పార్టీల నాయకులు రాజకీయాలకు అతీతంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నారని అన్నారు. ఆర్బీఐ గవర్నర్ గా, ప్లానింగ్ కమిషన్ చైర్మన్ గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా దేశానికి మన్మోహన్ సింగ్ అందించిన సేవలు ఎనలేనివని, నేడు భారత దేశం ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప ఆర్థిక వేత్త అని కొనియాడారు. నీతి, నిజాయితీకి మారు పేరు మన్మోహన్ సింగ్ అని వెల్లడించారు. సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. అలాంటి మహనీయునికి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారత రత్నా అవార్డు ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. భారత రత్నా అవార్డుకే గౌరవం తీసుకువచ్చే గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని తెలిపారు. మన్మోహన్ సింగ్ తో తెలంగాణకు ప్రత్యేక అనుబంధం ఉందని, అయన ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ సమాజం మన్మోహన్ సింగ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపల్సిన అవసరం ఉందని తెలిపారు. భారత దేశం ఒక గొప్ప మేధావిని, ఈ ప్రపంచం ఒక గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయిందని అన్నారు. సౌమ్యుడు, పరిణతి చెందిన మహానాభావుడు మన్మోహన్ సింగ్ గారికి బాధాతప్త హృదయంతో నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. అలాంటి మహనీయుని అడుగు జాడల్లో మనందరం పయనిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్-2024 క్రీడలు ఘనంగా ప్రారంభం

- జెఎన్ఎస్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ క్రీడాలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే లు, మేయర్, జిల్లా కలెక్టర్
- గ్రామీణ క్రీడాకారులను ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడం కోసం సీఎం కప్ క్రీడలు దోహధపడుతాయి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు చేపట్టిన సీఎం కప్ -2024 క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ మేరకు జె ఎన్ ఎస్ గ్రౌండ్స్ లో జరుగుతున్న బాలుర, బాలికల హ్యాండ్ బాల్, సెపక్తక్రా క్రీడాలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టట్ హనుమకొండ జిల్లా పి. ప్రావిణ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజిజ్ ఖాన్ పర్యవేక్షణ చేశారు. హ్యాండ్ బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, క్రీడాను వీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణ,గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీయడం, ప్రతిభా వంతులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా దేశానికి పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడాశాఖ అధికారి అశోక్,ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ, సుదీర్ఘ కాలం పోరాటంతో సాధించిన సభలో ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ...

- కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ప్రభు, ప్రధాన కార్యదర్శిగా అమూల్య



**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సి ఏబిసిడి వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించిన మహా యోధుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్యంలో మాదిగల సత్తా ఏంటో వర్గీకరణ వ్యతిరేకులకు, వర్గీకరణ విషయంలో నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి తెలియజేయడం కోసం లక్ష డప్పులు, వెయ్యి గొంతులు మహా కళా ప్రదర్శన మహా కళా ప్రదర్శన ఫిబ్రవరి మూడున హైదరాబాద్ లో జరుగును. ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు కవి,గాయకులు ఏపూరి సోమన్న సారాధ్యంలోఆ మహత్తర కార్యక్రమానికి జనవరి 3 నుండి 10 జిల్లాల వ్యాప్తంగా ప్రచార రథాలు ప్రచార రథాలతో గ్రామ గ్రామాన ఉన్నటువంటి చైతన్య పరుస్తూ దేవన ఎస్సి మన దాంతో ఏబిసిడి వర్గీకరణ అందుకనే ఉన్నది తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలుపరిచే విధంగా కోసం శనివారం రోజున కరీంనగర్ ప్రెస్ భవన్లో లక్ష డప్పులు కార్యక్రమం రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి రామంచ్ భారత్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా అంబాల ప్రభాకర్ (ప్రభు)ఉపాధ్యక్షులుగా పుల్ల వెంకన్న , గసిగంటి కుమార్ కొండ్ర వెంకటస్వామి , నమిండ్ల కర్ణాకర్ ప్రధాన కార్యదర్శిగా కోటి అమూల్య సహాయ కార్యదర్శిలుగా పుల్ల శ్రావణ్, అంబాల శ్రీరాములు, భువనగిరి బాల తిరుపతి, భక్తుల అశోకులు నియమించడం జరిగింది. నియమకానికి కృషి చేసిన లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమం రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్, ఒల్లాల వాని,ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ రుద్రారపు రామచంద్ర, రాష్ట్ర నాయకులు మారపల్లి శ్రీనివాస్, రేణిగుంట్ల సాగర్,జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్. తునికి వసంత్, జగిత్యాల రాజన్న సిరిసిల్ల పెద్దపల్లి ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసిబి వలలో అవినీతి చేప...

- శంకరపట్నం డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం



**శంకరపట్నం, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** శనివారం రోజున కరీంనగర్ జిల్లా,శంకరపట్నం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏసిబి అధికారుల దాడులలోఓ రైతు వద్ద నుండి ఆరు(6000) వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుబడ్డ డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం..

# నిరాశ్రియురాలికి అండగా నిలిచిన దేవాపూర్ యువత

- అన్నదాత సుఖీభవ అంటున్న గిరిజన గ్రామస్తులు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28(పిసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా,కాసిపేట మండలం, దేవపూర్ గ్రామపంచాయతీలోని అచ్యుతరావు గూడెంలో గురువారం రాత్రి ఆ గూడెం లోనే రతన్ టాటా జన్మదిన వేడుకలను గిరిజనులు జరుపుకుంటున్న గా తిలకించేందుకు వెళ్లిన సత్యవతి ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన విషయం అందరికీ విధితమే. సత్యవతికి అండగా నిలిచేందుకు నిరాశరీరాలైన ఆమెకు టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ వారి తరుపున 26 కేజీల బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందజేశారుసీనియర్ బిజినెస్ అసోసియేషన్ పిల్లి రవీందర్ మరియు బిజినెస్ అసోసియేట్ దండవేణి చందు, బింగి శ్రీనివాస్, ఎస్ ఎల్ మూర్తి, తొగరి శ్రీనివాస్, మేడపట్ల భరత్, గోమాస దేవాజి,రూపేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఒక నిరుపేద రాలికి ఆర్థిక సహాయం అందజేసిన వారందరికీ అన్నదాత సుఖీభవ అంటూ గ్రామ గిరిజన పెద్దలు దీవెనలు అందించారు.

# దైద యాకుబ్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దైద యాకుబ్ మృతి చెందడంతో.. ఈ విషయం తెలుసుకొని, శనివారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి, సత్యప్రసాద్

**జగిత్యాల, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మపురి మండలంలోని జైన మరియు మగ్గిడి గ్రామంలో పిఎసిఎస్ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని చెక్ చేశారు. తేమ వచ్చిన సన్నం రకం ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు వేగవంతంగా తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, డి ఆర్ డి ఓ రఘువరన్, ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ముందస్తూ చర్యలతో వరంగల్ కమిషనరేట్‌లో నేరాల అదుపు

● వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న ముందస్తూ చర్యలతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు అదుపులో వుండటంతో పాటు తగ్గ ముఖం పట్టినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ మీడియా సమావేశంలో తెలియజేసారు. పోలీస్ కమికషనర్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ 2024 సంబంధించి క్రైమ్ రౌండప్ మీడియా సమావేశాన్ని శనివారం కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. వరంగల్ కమిషనరేట్ పోలీసులు ముందస్తూ ప్రణాళికలు, సమాచారంతో నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించడం జరిగిందని. ముఖ్యంగా పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గత ఏడాదితో పాటు ప్రస్తుత ఏడాది జరిగిన నేరాలకు వ్యత్యసాలను పోలీస్ కమిషనర్ మీడియా ప్రతినిధులకు వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రస్తు త సంవత్సరం 14,406 కేసులు నమోదు కాగా గత ఏడాది కన్న 3.21 శాతం కేసులు తక్కువగా నమోదు కాబడ్డాయని. అదే విధంగా గత సంవత్సరణ గణాంకాల అధారంగా చేసుకోని ప్రస్తుత సంవత్సరంలో హత్య లు 16.67 శాతం తగ్గాయని, అలాగే ఆస్తినేరాలకు సంబంధించి స్వల్పంగా 2.23 శాతం తగ్గడంతో పాటు 11 కోట్ల81 లక్షల రూపాయల విలువ గల చోరీ సోత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు వరంగల్ కమిషనరేట్ పోలీసులు వివిధ రాష్ట్రాలకు చెందిన 18 అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేయడం జరిగిందని. మహిళలపై నేరాలకు సంబంధించి 11 శాతం, మోసాలు 16 శాతం, అపరహణ 7.45 శాతం చోప్పున గత సంవత్సరం కన్నా తక్కువ కేసులు నమోదయినాయి. అలాగే పోలీసులు తీసుకున్న ప్రత్యేక చోరవ వలన ఏడాది రొడ్డు ప్రమాదాలను నివారించడంలో కమిషనరేట్ పోలీసులు విజయం సాధించారు. ఇందులో గతే ఏడాది 1558 రోడ్డు ప్రమాదాలు జరగగా, ప్రస్తుత సంవత్సరంలో 1434 రోడ్డు ప్రమాదాల కేసులు నమోదయినాయని, అలాగే ఈ రోడ్డు ప్రమాదాల్లో గత సంవత్సరం 499 మంది మరణించగా, ఈ ఏడాది 417 మంది మరణించారు. గత సంవత్సరం కన్నా 12.30 శాతం తక్కువగా రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలు తగ్గించబడ్డాయని. సైబర్ నేరాలకు సంబంధించి 772 కేసులు నమోదు కావడంతో పాటు సైబర్ నేరాగాళ్ళ నుండి సుమారు ఒక కోటి 30 లక్షల రూపాయలను తిరిగి స్వాధీనం చేసుకోబడిరదని. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న చర్యల్లో భాగంగా 147 కేసుల్లో సుమారు 2కోట్ల 63లక్షల రూపాయల విలువ గల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో పాటు 321మంది నేరస్తులు అరెస్టు కాబడ్డారు. నేరాలకు సంబంధించి పోలీసులు నైపుణ్యంతో కూడిన దర్యాప్తు చేయడంతో పాటు తగిన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడంతో 2462 మందిపై నేరాలు నిరూపణ కావడంతో శిక్షలు విధించబడ్డాయి. ఇది గతే ఏడాది కంటే 42 శాతం ఎక్కువగా నమోదయిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్, ఎ.ఎస్పీ మనాన్ భట్, అదనపు డిసిపి రవి, ఎసిపిలు జితేందర్ రెడ్డి, దేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్లు శ్రీనివాస్, కరుణాకర్ పాల్గోన్నారు.

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు (దళితుడు) కంబలి రాములుపై మతోన్మాదుల దాడిని ఖండిస్తున్నాం

**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డి టి ఎఫ్) తొర్రూరు మండల శాఖ ప్రెస్ మీట్ లో తెలిపిన వివరాలు.రంగారెడ్డి జిల్లాలోని,మహేశ్వరం మండలం, తుక్కుగూడ గ్రామఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు పై, మతోన్మాద మూకలు భక్తి ముసుగు వేసుకుని ఉద్దేశపూర్వకంగా చేసిన దాడిని, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్( డి టి ఎఫ్) తొర్రూరు మండల శాఖ అధ్యక్షులు పి. తిరుమలేశు, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. దర్గయ్య తీవ్రంగా ఖండించారు. తుక్కుగూడ పాఠశాలలో డిసెంబర్ 21వ తేదీన, విద్యార్థులను లెక్కలు అడిగిన సందర్భాన సరిగా అప్పచెప్పనందుకు, విద్యార్థిని పక్కకు నిలబెట్టిన కారణంగా కాలితో అయ్యప్ప మాల వేసుకున్న స్టూడెంట్ ను తన్నాడనే దుష్ప్రచారం చేసి దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, 23 వతేదీ వరకు కొంత మందిని సమీకరించి, ప్రణాళిక బద్ధంగా ప్రధానోపాధ్యాయుని పై దాడి చేసి, క్షమాపణ చెప్పినా వినకుండా, అక్కడున్న మాలను ధరించిన విద్యార్థి,మరియు ఇతర స్వాములు అనబడే వారి కాళ్లకు మొక్కించడం అత్యంత హేయమైన చర్య. దాడికి గురైన బాధిత టీచర్ దళితుడు కావడం ఇక్కడ గమనార్హం. ఆ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఉండగా ఈ సంఘటన జరగడం ఉపాధ్యాయుల యొక్క మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుంది.అంతేకాకుండా ఈ సంఘటన జరిగినప్పుడు విద్యార్తి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు,లేకుండా హిందుత్వ సంఘాలు,స్వాములు అనే వాళ్ళు ఈ విషయాన్ని పూర్తిగా తమ పరిధిలోకి తీసుకొని , కొట్టడం,చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయభ్రాంతులకు గురి చేయడం చట్ట వ్యతిరేకమైనది అమానవీయమైనది.విద్యార్థులు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని, సమాజంలోని ఎలాంటి మూఢ విశ్వాసాలకు బానిసగా మారకుండా, ఆత్మ విశ్వాసం తో జీవించాలని బోధించే ఉపాధ్యాయుల చేతనే విద్యార్థుల కాళ్లు మొక్కించడం, దాని వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం,కుట్రపూరితంగా ప్రణాళిక బద్ధంగా చేసిన భౌతిక, మానసిక దాడిగా పరిగణిస్తున్నాము.అంతే కాకుండా దాడికి సూత్ర దారులైన నిందితులపై, ఉపాధ్యాయుడు రాములు పెట్టిన కేసును అక్కడి పెద్దలంతా ఒత్తిడి చేసి, విరమించుకునేలా చేయడం కూడా అత్యంత దుర్మార్గమైనదిగా స్పష్టం చేశారు.పాఠశాలల్లో మతోన్మాదుల జోక్యం సరికాదు అని అన్నారు.కనుక ఈ దాడి విషయాన్ని ప్రభుత్వం, పోలీసులు సీరియస్ గా తీసుకొని నిందితులపై కేసులను నమోదు చేసి,వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పి. తిరుమలేశు,మం.అధ్యక్షులు,సి.హెచ్. దర్గయ్య,మం.ప్రధాన కార్యదర్శి,డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ, తొర్రూరు.

## శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కృషి చేసిన అధికారులు, సిబ్బందికి అభినందనలు

● జిల్లా ఎస్పి అశోక్ కుమార్



**జగిత్యాల, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమర్థవంతంగా విధులు నిర్వహించి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి కృషి అభినందనీయమని ఇదే స్ఫూర్తితో రానున్న సంవత్సరంలో కూడా మరింత రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ నేర నివారణ నేరచేదినే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగ 2024 సంవత్సరం లో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, శాంతి భద్రతల పరిరక్షణ విషయం లో మరియు జిల్లాలో జరిగిన కొన్ని సంఘటనలో త్వరితగతిన కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేసినందుకు గా ను అధికారులకు మరియు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ యొక్క సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రాములు , రంగా రెడ్డి మరియు ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్, మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి, రవి,సురేష్ ,నిరంజన్ రెడ్డి, కిరణ్ కుమార్ మరియు ఎస్.ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలి

● ముందస్తూ ప్రణాళికా, చర్యలతోనే నేరాల అదుపు ● నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్త్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలి: జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**జగిత్యాల, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరుపై, నమోదైన కేసుల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఎస్పి గారు పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్భంగ ఎస్పి గారు మాట్లాడుతూ. గడిచిన 12 నెలల్లో పోలీస్ స్టేషన్ల యొక్క పనితీరును, కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న సంవత్సరంలో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పి లు, సి. ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో పటిష్ట బందోబస్త్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు.



## ఖానాపూరం జోన్ కబడ్డీ అసోసియేషన్ సెలక్షన్స్ ఎన్నిక



**ఖానాపూరం, డిసెంబర్ 28,(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆదేశాల మేరకు ఖానాపూరం నెక్కొండ, చెన్నారావుపేట కబడ్డీ అసోసియేషన్ జోన్ సెక్రెటరీ గాదెపాక బాబు ఆధ్వర్యంలో మిని స్టేడియం నర్సంపేటలో జరిగిన ఇంటర్ జోనల్ ఖానాపూరం చెన్నరావుపేట, నెక్కొండ మండలాల సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ సెలక్షన్స్ శనివారం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సెలక్షన్స్ లో ఖానాపూర్, చెన్నారావుపేట, నెక్కొండ మండల చెందిన క్రీడాకారులు విద్యార్థులు ఈ యొక్క సెలక్షన్స్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడం జరిగినది. ఈ యొక్క సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడాకారులను జిల్లా స్థాయి సెలక్షన్ కు జనవరి 5వ తేదీన సంగె%శీ% మండల కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలకు ఎంపిక కావడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో ఖానాపూర్ మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఇర్ప వీరస్వామి నెక్కొండ మండల కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మొగిలి పవన్ కళ్యాణ్,స్టేడియం ఇన్చార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వెంకన్న, లావణ్య, రాణా ప్రతాప్, బాలాజీ మరియు దాదాపు 80 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

## ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య



**ధర్మారం,డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో కమ్మర్ ఖాన్ పేట గ్రామ నివాసుడు అయినా గుజ్జేటి నరేష్ 32 సంవత్సరాలు అను వ్యక్తి ఆర్థిక సమస్యలతో మానసికంగా కృంగిపోయి జీవితంపై విరక్తి చెంది తన ఇంటిలోని రేకుల షెడ్డులో ఇనుప పైపుకి త్రాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు తండ్రి అయిన లచ్చయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ లక్ష్మణ్,ఎస్ఐ,ధర్మారం పీఎస్ మృతునికి ఒక కొడుకు పది సంవత్సరాలు,ఒక కూతురు ఎనిమిది సంవత్సరాలు సంతానం కలరు.

## రైమ్స్ ఫెస్ట్ అలరించిన విద్యార్థులు...




**పెద్దపల్లి,డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**పెద్దపల్లి పట్టణం లోని గాయత్రి విద్యానికేతన్ లో రైమ్స్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ప్రీ ప్రైమరీ విద్య అనేది అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రోజూ పుస్తకాలతో కుస్తీ పట్టి, చదివి చదివి అలిసిపోయిన మీ, మా చిన్నారుల మానసిక ఆనందం కోసం ఈ రోజు మా పాఠశాల ఆవరణలో రైమ్స్ ఫెస్ట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్థాయిలో రైమ్స్ నేర్పడం వలన పిల్లలలో జ్ఞాపక శక్తి, విషయ గ్రహణ శక్తి, హావభావాలు, వివిధ పదాలు, వాటిని పలికే విధానం, సభ్యత – సంస్కారం, పెద్దలతో ప్రవర్తించే విధానం తదితర అంశాలు సులభంగా నేర్చుకునే అవకాశం ఉంది. ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, పోషకులు పాల్గొన్నారు.

## ఖనిలో వివాహిత ఆత్మహత్య



**గోదావరిఖని,డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రేమించి ..అనుమానించటంతో పాటు అదనంగా ?5 లక్షలు కావాలని భర్త వేధించటంతో వివాహిత బలవన్మరణానికి పాల్పడిన ఘటన శనివారం తెల్లవారుజామున ఖని లో జరిగింది. గోదావరిఖని భాపూజీ నగర్‌కు చెందిన కాకనాడ కుమారస్వామి సెప్టెంబర్ 10 ,2024 న అదే కాలనీ కి చెందిన మాడుగుల లలిత (18) ను ప్రేమించి వివాహం చేసుకున్నాడు. నిత్యం భార్య మమత ను కుమారస్వామి మట్టెలు, పుస్తెలతాడు తో పాటు అదనంగా ?5 లక్షలు కట్నం కావాలని వేధించేవాడు. ఈ నెల 27న రాత్రి మమత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. శారీరక , మానసిక వేధింపులతో మమత మృతికి కారణమైన కుమారస్వామి పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని మృతురాలి తల్లి మాడుగుల శారద పిర్యాదు మేరకు 80 బి ఎన్ ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి ఏసిపి మడత రమేశ్, సిఐ ఇంద్రసేనా రెడ్డి ఆదేశాల మేరకు దర్యాప్తు చేస్తున్నామని వన్ టౌన్ ఎస్సై భూమేష్ తెలిపారు.

## భారత్ భూషణ్ అవార్డుకు ఎంపికైన ఈదునూరి శంకర్

**గోదావరిఖని,డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత్ భూషణ్ అవార్డు కు గోదావరిఖని కి చెందిన సామాజికవేత్త, పలు సేవా సంఘాల నిర్వాహకులు ఈదునూరి శంకర్ ఎంపికైనట్లు శనివారం గ్లోబల్ ఫౌండేషన్ డాక్టర్ మనీష్ గవాయి, ఇండియన్ గెలాక్సీ పౌండేషన్ నిర్వాహకులు ప్రియాంక సాతే తెలిపారు. జనవరి 3న క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల సందర్భంగా న్యూఢిల్లీ లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ముఖ్య అతిధులు కేంద్ర మంత్రి రాందాస్ హత్వాలే, నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా,నేషనల్ ఉమెన్ కమిషన్ చైర్మన్ విజయ కె రహత్కర్ లు అవార్డు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. గత కొంతకాలంగా సామాజిక సేవలు, దళిత చైతన్య కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తున్న శంకర్ కు జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, డిసెంబర్ 28,(పీసీడబ్ల్యూ న్యూస్):** నెక్కొండ మండలం పెద్దకోర్పోల్ గ్రామానికి చెందిన మన తెలంగాణ రిపోర్టర్ రాజులపాటి మురళి–శృతి దంపతుల కుమార్తె అన్విక మొదటి పుట్టినరోజు కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి క్లస్టర్ బాధ్యులు మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వంతో ముప్పైవేలు ఆర్థిక సహాయం



**నర్సంపేట, డిసెంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** మానవసేవే మాధవ సేవ అని జావిద్ కుటుంబంతో మనకు ఎలాంటి బంధుత్వము, స్నేహ సంబంధం లేకున్నా మానవత్వంతో స్పందించి, 30,000 మానసిక ఆర్థిక స్థైర్యాన్ని అందించిన ఆత్మీయ మిత్రులందరికీ వ్యక్తిగతంగా నా తరఫున కూడా హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తు భవిష్యత్తులో కూడా ఇలాగే మానవత్వంతో కూడిన సహకారాన్ని అందిస్తారని విజ్ఞప్తి చేసారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష...

**సుల్తానాబాద్,డిసెంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ లో అయ్యప్ప స్వామి మండపం వద్ద అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి అయ్యప్ప స్వామి మాలధారులకు, భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు ..అయ్యప్ప గురు స్వాములు,మండప నిర్వాహకులు ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే అయ్యప్ప స్వామి నూతన సంవత్సరం క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మాజి ఎఎంసీ సాయిరి మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల కమిటీ అధ్యక్షుడు చిలుక సతీష్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,గురుస్వాములు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్పు పోటీలు...

**పెద్దపల్లి,డిసెంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రస్థాయి సీఎం కప్పు పోటీలకు డి 30 /12/2024, నుండి 2/01/2025 పెద్దపల్లి జిల్లా క్రీడాకారులు కో కో ,స్త్రీ మరియు పురుషులకు రేపు వరంగల్లో రిపోర్ట్ చేయాలి. ఫుట్బాల్ హాకీంపేట స్పోర్ట్స్ స్కూల్, హైదరాబాదులో పురుషులు రిపోర్ట్ చేయాలి వీరికి మన పెద్దపల్లి జిల్లా తరఫున టీషర్ట్స్ మరియు బస్ పాస్ ఇవ్వడం జరుగుతుంది . పెద్దపల్లి క్రీడాకారులు మంచి ప్రదర్శన ఇచ్చి విజయం పొందాలని సూచించారు. ఈ కోకో టీమ్ వెంట కోచ్ ఇక్బాల్, ప్రణయ్, మధుకర్, శైలజ క్రీడాకారులు వెలుచున్నారు.

## రాంనగర్‌ను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలనీ కలెక్టర్‌కి వినతిపత్రం

**పెద్దపల్లి,డిసెంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):**రాంనగర్ లో ఉన్నటువంటి ఇబ్బందుల కారణంగా రాంనగర్ ను గ్రామపంచాయితీ చేయాలనీ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన కుంట సదాలక్షి – రాజయ్య రత్నపూర్ తాజామాజీ 9వ వార్డ్ సభ్యులు ఇవ్వడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి గ్రామపం చాయతీ ఏర్పాటుకు కృషి చేస్తాను అని చెప్పారు ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కుంట చక్రి గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాసిన్, మామిడి మోహన్, సమ్మెట శ్రీకాంత్, గూడెపు ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.



# యునైటెడ్ నేషన్స్ రిసోర్స్ సెంటర్ నార్త్ ఈస్టర్న్ రీజియన్ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు, కళా ప్రదర్శన








**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** యునైటెడ్ నేషన్స్ రిసోర్స్ సెంటర్, నార్త్ ఈస్టర్న్ రీజియన్, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో "యునైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్" పై జాతీయ సదస్సు, కళా ప్రదర్శన నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ధర్మపురి రాజగోవిందు, రాష్ట్ర సమన్వయకర్త, యునైటెడ్ నేషన్స్ రిసోర్స్ సెంటర్, తెలంగాణ రాష్ట్రం అధ్యక్షత వహించారు. ప్రధాన అతిథి డాక్టర్ అశ్విన్ శర్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, యునైటెడ్ నేషన్స్ రిసోర్స్ సెంటర్, గౌహతి, అస్సాం, ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. యునైటెడ్ నేషన్స్ రిసోర్స్ సెంటర్లు భారతదేశ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కేంద్రాలు సమాచార ప్రసారం, సామర్థ్య అభివృద్ధి, గ్లోబల్ భాగస్వామ్యాల పురోగతికి కేంద్ర బిందువుగా నిలుస్తున్నాయని, పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, వాతావరణ చర్య వంటి భారత ప్రాధాన్యతలను ఎస్డీజీలకు అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ప్రత్యేక ఆహ్వానితుడు డాక్టర్ వి. చంద్రశేఖర్, మాజీ సూపరింటెండెంట్, ఎంజిఎం హాస్పిటల్, వరంగల్, మాట్లాడుతూ.. ఆరోగ్యం మనిషి జీవితంలో అత్యంత ముఖ్యమని చెప్పారు. ఆరోగ్య సమస్యలు కుటుంబానికి పెద్ద సమస్యలు తెస్తాయని, అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఎస్డీజీ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తే ప్రజలకు నిస్సందేహంగా ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. పుల్లూరి సుధాకర్, ఫోరం ఫర్ బెటర్ వరంగల్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాట్లాడుతూ.. సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్‌లో ఉద్యోగ అవకాశాలు ప్రధానమైనవని, అలాగే హ్యాపీనెస్ ఇండెక్స్, హెల్త్ ఇండెక్స్ మెరుగుపరచడం మానవాభివృద్ధికి అవసరమని అన్నారు. అదే విధంగా ఈ జాతీయ సదస్సు లో రాజనీతి శాస్త్రం సహాయ ఆచార్యులు, డాక్టర్ కె వీరస్వామి మాట్లాడుతూ.. తెలంగాణ గొప్ప చరిత్ర కలిగిన ప్రాంతం అని, ఇక్కడి ప్రజలు చాలా ఓపిక, సహనం కలిగి పాలకులు మంచి చేస్తే వారిని తమ స్వంత వారిగా చూసుకొని ఆదరిస్తారు అన్నారు. చాలా ఏళ్ళు స్వతంత్ర దేశంగా కొనసాగిన ఈ ప్రాంతాన్ని 1948 సెప్టెంబర్ 17 న పోలీసు చర్య ద్వారా భారత దేశంలో విలీనం చేయడమైంది. ఆ తరవాత 1956 లో ఆంధ్ర ప్రాంతం తో కలిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాని అవేమి అమలుకాక పోవడం తో, తమ భాషను, యాసను సినిమాలో విలన్లకు పెట్టి, తమ ఉద్యోగాలను, వనరులను, నీళ్ళను, నిధులను మళ్లించి దోపిడీ చేయడంతో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం చేసి విద్యార్థులు సాధించిన గొప్ప విజయమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు. అయితే ఇప్పుడు తెలంగాణాలో మెజారిటీ ప్రజల కు న్యాయం కోసం మళ్ళీ అందరు కలిసి మెలిసి కృషి చేయాలని అందుకు యునెస్కో ప్రాంతీయ కమిటీ ఏర్పాటు అయితే ఉపయోగం ఉంటుంది అని పేర్కొన్నారు. ప్రొఫెసర్ కె. విజయబాబు, మాజీ డీన్, చరిత్ర విభాగం, మాట్లాడుతూ.. కాకతీయుల చరిత్ర గొప్పదని, రామప్ప ఆలయాన్ని యునెస్కో వారసత్వ కట్టడంగా గుర్తించారని, ప్రస్తుత యువత ఈ వారసత్వాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ జాతీయ సదస్సులో యునెస్కో ప్రతినిధులు శశి బహుధారియా, యోగేష్ కుల్శ్రేత్ర, మారాం మీ గోస్వామి, ఫిరోజ్ ఖాన్, ఇతర ప్రముఖులు ఆర్. పరమేశ్వరరావు (రిటైర్డ్ డీఎఫ్ఓ), ఖాజీపేట పురుషోత్తం, మండల పరశురాములు, బాల్నే రామయ్య, డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, చిట్యాల రమేశ్ బాబు, పొనుగోటి అశోక్ రావు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# లారీ ఓనర్ల అభ్యున్నతికి అహర్నిశలు.. అలుపెరగని కృషి చేస్తా..

- నన్ను సెక్రటరీగా గెలిపిస్తే..లారీ ఓనర్ల సౌలభ్యం కోసం భవిష్యత్తులో ఆరు హామీలు ఖచ్చితంగా అమలు చేస్తా
- గత రెండేళ్లలో కనీవిని ఎరగని రీతిలో అభివృద్ధి పరమైన సేవలందించా ..
- ఇప్పుడు సైతం అసోసియేషన్ ఔన్నత్యాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడుతా..
- అవినీతి రహితంగా, నిత్యం అందరికీ అందుబాటులో ఉంటూ ఉజ్వల సేవలందిస్తా
- ఒకటో నెంబర్ జీబు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో నన్ను కార్యదర్శిగా గెలిపించండి
- యావత్తు లారీ ఓనర్లకు కార్యదర్శి అభ్యర్థి మహమ్మద్ అబ్దుల్ సలీం సాజిద్ వినమ్ర పూర్వక విజ్ఞప్తి



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణ లారీ ఓనర్ల అభ్యున్నతికి, అలుపెరగకుండా అహర్నిశలు కృషి చేస్తానని, ఎలాంటి సమస్యలు ఎదురైనా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తోడ్పాటునందిస్తానని, కరీంనగర్ పట్టణ లారీ అసోసియేషన్ ఎన్నికల్లో కార్యదర్శిగా పోటీ చేస్తున్న మహమ్మద్ అబ్దుల్ సలీం సాజిద్ యావత్తు లారీ ఓనర్ల కు విజ్ఞప్తి చేశారు. లారీ అసోసియేషన్ ఎన్నికల్లో సాజిద్ ను సెక్రటరీ గా గెలిపిస్తే కరీంనగర్ పట్టణ లారీ ఓనర్ల సౌలభ్యం కోసం, భవిష్యత్తులో ఆరు హామీలను ఖచ్చితంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. 1978లో మోటార్ ఫీల్డ్ లో చిన్న స్థాయి నుంచి రంగ ప్రవేశం చేసిన సాజిద్ కు కింది స్థాయి నుండి పైస్థాయి వరకు ఉన్న బాధలు, ఇబ్బందులు, సమస్యలు అన్నీ పూర్తిస్థాయిలో తెలుసు. ఇదే కోణంలో 1994లో లారీ ఓనర్ గా ఎదిగిన సాజిద్ కరీంనగర్ పట్టణ లారీ అసోసియేషన్ లో వివిధ హోదాల్లో సేవలు అందిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ, 2014లో కరీంనగర్ పట్టణ లారీ అసోసియేషన్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. 2014 నుండి 2016 వరకు కరీంనగర్ పట్టణ లారీ అసోసియేషన్ సెక్రటరీగా పనిచేసిన పదవీకాలంలో ఎన్నో నిర్మాణాత్మక, లాభదాయక, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఐకెపి ఐదు ధాన్యం టెండర్లు తీసుకురావడంలో కీలక పాత్ర వహించారు. ఇంతే కాకుండా మార్క్ ఫెడ్ టెండర్ తో పాటు, 89 కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా టెండర్లు, చింతకుంట ఫీడ్ మిక్సింగ్ టెండర్ లు తీసుకురావడంలో అలుపెరగకుండా, అహర్నిశలు కృషి చేశారు. సుమారు 18కోట్ల రూపాయల విలువైన టెండర్లు కరీంనగర్ పట్టణ లారీ ఓనర్ల సంక్షేమం కోసం తీసుకు రావడంలో సఫలీకృతులయ్యారు సాజిద్. సుమారు ఒక కోటి రూపాయల బెనిఫిట్ సైతం అదనంగా లారీ ఓనర్లకు లాభం చేకూర్చారు. ఇదంతా సాధించడంలో, లారీ ఓనర్లకు లాభం చేకూర్చడంలో సాజిద్ ముఖ్య భూమిక పోషించారు. అసోసియేషన్ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున టెండర్లను తీసుకువచ్చి లాభం చేకూర్చిన ఘనత సాజిద్ కే దక్కుతుంది. ఇది అసోసియేషన్ చరిత్రలో జగమెరిగిన సత్యంగా యావత్తు లారీ ఓనర్లకు తెలుసు. సాజిద్ హయాంలో తీసుకువచ్చిన టెండర్లు లాభం చేకూర్చిన అనేక అంశాలు, ఆయన అవినీతి రహితంగా అందించిన సేవలు, లారీ అసోసియేషన్ చరిత్రలో చిరకాలం చిరస్మరణీయంగా గుర్తుండిపోతాయి. ఇప్పుడున్న లారీ అసోసియేషన్ భవనం నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన సాజిద్, 8షటర్లను నిర్మాణం చేసి లారీ అసోసియేషన్కు ఆదాయం పెంచడానికి తోడ్పాటు అందించిన ఘనత సాజిద్ కే దక్కుతుంది. రెండేళ్లలో ప్రగతిని ఇంతగా చేసి, భవిష్యత్ ప్రగతికై లారీ ఓనర్ల సంక్షేమానికి ఆలోచన చేసే మహోన్నతమైన వ్యక్తికి, ప్రస్తుతం కూడా లారీ అసోసియేషన్ ఎన్నికల్లో కార్యదర్శిగా పోటీ చేస్తున్న సందర్భంగా, లారీ ఓనర్ల భవిష్యత్తు సంక్షేమం, సౌలభ్యం కోసం ఆరు హామీలను ఇస్తున్నారు. తనను గెలిపిస్తే తూచా తప్పకుండా ఖచ్చితంగా ఆరు హామీలను అమలు చేసి తీరుతానంటున్నారు.

# వీడిన త్రీ సూసైడ్స్ మిస్టరీ



**కామారెడ్డి,డిసెంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):**కామా రెడ్డి జిల్లాలో కలకలం సృష్టించిన భిక్కనూరు ఎస్ఐ సాయికుమార్, బీబీ పేట కానిస్టేబుల్ శ్రుతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ మృతి ఘటన ఎట్టకేలకు మిస్టరీ వీడింది.అడ్లూర్ యల్లారెడ్డి చెరువులో మునిగి ముగ్గురు మృతి చెందినట్లు ప్రాథమిక పోస్టుమార్టం నివేదికలు వెల్లడిస్తున్నాయి. నీటిలో ఊపిరాడక మృతి చెందినట్లు వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురి మృతదేహాలపై ఎలాంటి గాయాలు లేవని నివేదికలు వెల్లడించినట్లు సమాచారం. మొదటగా ఆత్మహత్య చేసుకోవడానికి శృతి చెరువులో దూకింది. శృతి తర్వాత దూకిన నిఖిల్,ఈత రాకపోవడంతో నిఖిల్ గల్లంతు. శృతి కాపాడమని అడగడంతో ఎస్సై సాయి కుమార్ చెరువులోకి దూకాడు. చెరువు పెద్దది కావడంతో సాయి కుమార్ నీట మునిగారు. ముగ్గురికి ఈత రాకపోవడంతో ఊపిరి ఆడక ముగ్గురు మృతి. కానిస్టేబుల్ శృతిని కాపాడే ప్రయత్నంలో ఎస్సై సాయికుమార్ ఆపరేటర్ నిఖిల్ ఇద్దరు చెరువులోకి దూకినట్లు పోలీసులు గుర్తించారు. భిక్కనూరు పోలీస్ స్టేషన్ నుంచి అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వరకు రహదారి పొడవునా ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను సేకరించారు. 25వ తేదీ బుధవారంమధ్యాహ్నం 1.26 గంటలకు ముగ్గురి సెల్ ఫోన్లు స్విచ్ఛాఫ్ అయినట్లు నిర్ధారణ అయింది. ముగ్గురూ ఒకేసారి నీటిలో మునిగిపోయి ఉంటారని భావిస్తున్నారు.

# పీజేఆర్ అంటే పేరు కాదు బ్రాండ్



**హైదరాబాద్,డిసెంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** పీజేఆర్ పి.జనార్థన్ రెడ్డి అంటే పేరు కాదు ఒక బ్రాండ్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.శనివారం పీజేఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ కూడలి లోని ఆయన విగ్రహానికి ప్రభుత్వం తరఫున రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూపేదలు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పీజేఆర్ చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు.కొంత మంది రాజకీయ నాయకులే ప్రజల గుండెల్లో చిరంజీవిగా ఉంటారు. ఆ జాబితాలో పీజేఆర్ ముందు వరుసలో ఉంటారు. పేదలు,కార్మికుల పక్షపాతిగా చివరి శ్వాస వరకు వారి కోసమే తపించారని కొనియాడారు. చివరి వరకు వరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమే శ్వాసగా బతికారు. సీఎల్పీ నాయకుడిగా రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఉమ్మడి రాష్ట్రం లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తారు. నా ప్రాంతం నా ప్రజలే ముఖ్యం అంటూ సొంత పార్టీ సీఎం పైనే ధిక్కార స్వరం వినిపించారు. ఎంతో మందికి రాజకీయాల్లో ఓనమాలు నేర్పించి,పెద్ద,పెద్ద నాయకులుగా తయారు చేశారని గుర్తు చేసుకున్నారు. పీజేఆర్ స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు,బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వివరించారు. సీఎం సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, పీజేఆర్ కుమార్తె విజయ రెడ్డి పాల్గొన్నారు.